క్లుప్తంగా

పోలేరమ్మ దేవాలయానికి శంకుస్థాపన

అమరావతి:మండలంలోని మునగోడు శివారు తురగావారిపాలెంలో శనివారం శ్రీ పోలేరమ్మ తల్లి దేవాలయానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకుడు ఉప్పుటూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ మంజూరు చేసిన రూ.10లక్షలతో నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే నంబూరుకు ఆయన గ్రామస్థుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

వైఎస్సార్ సీపీలో చేరిన ఓర్వకల్లు మాజీ సర్పంచ్

అచ్చంపేట: మండలంలోని ఓర్వకల్లు మాజీ సర్పంచ్ కోట కోటేశ్వరరావు శనివారం అచ్చంపేటలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆయనకు ఆహ్వానం పలికారు.

అసంఘటిత కార్మికులకు న్యాయ సలహాలు

సత్తెనపల్లి: అసంఘటిత కార్మికులు, పిల్లలకు న్యాయ సలహాలు అందించాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ డి. నాగ వెంకటలక్ష్మి చెప్పారు. మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికులు పిల్లల న్యాయ సలహాలపై శనివారం కార్మిక శాఖ, విద్యాశాఖ, పోలీస్ శాఖ, తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఎటువంటి కేసులు లేని గ్రామాల విషయమై పలు సూచనలు చేశారు. సమావేశంలో ఏజీపీ షేక్ బాజీ సైద్, పట్టణ సీఐ యు.శోభన్‌బాబు, తహసీల్దార్ ఎస్.సురేష్, ఎంఈవో ఏ.శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గోశాలలో గడ్డి దగ్ధం

సత్తెనపల్లి: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గోశాలలో గడ్డివాములు దగ్ధమైన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. పట్టణంలోని ఓ వివాహ కార్యక్రమం సందర్భంగా కాల్చిన బాణసంచా నిప్పురవ్వలు వాములపై పడటంతో దగ్ధమయ్యాయి. 20 ట్రక్కుల వరిగడ్డి దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది మంటల్ని నియంత్రించారు. మొత్తం రూ.3.20 లక్షల విలువైన వరి గడ్డి దగ్ధమైనట్లు అంచనా వేశారు.

నేత్రదానంతో మరొకరి జీవితంలో వెలుగు నింపాలి

సత్తెనపల్లి: నేత్రదానం చేసి మరొకరి జీవితంలో వెలుగులు నింపాలని ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ పిలుపునిచ్చారు. జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రభుత్వ వైద్యశాలలో నేత్ర దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త రామకృష్ణ మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ నేత్ర దానంలో పాల్గొనాలని తెలిపారు. సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మొదటిగా సంతకం చేసి నేత్ర దానానికి ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆప్తమాలజిస్ట్ అరుణకుమారి మాట్లాడుతూ ఆసక్తి కలవారు ఈనెల 8లోపు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా వైద్యశాలలో పనిచేస్తున్న 15 మంది వైద్యులు, సిబ్బంది నేత్ర దానానికి ముందుకు వచ్చారు

నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ

నకరికల్లు: పింఛన్లు లబ్ధిదారుల్లో మనోధైర్యాన్ని నింపుతున్నాయని వైస్ ఎంపీపీ మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని నర్సింగపాడులో నూతనంగా మంజూరైన పింఛన్లను శనివారం పంపిణీ చేశారు. తొలుత మహానేత వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంగు రామకోటమ్మ, ఉప సర్పంచ్ రొండా రామ్మోహన్‌రెడ్డి, కార్యదర్శి షేక్ అబ్దుల్లా పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

నూతనంగా మంజూరైన 320 పింఛన్లను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా రజనీ కృష్ణానాయక్, పార్టీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య, గ్రామ సర్పంచ్ కంబాల వీరబాబు, ఉప సర్పంచ్ షేక్ జాని పాల్గొన్నారు.

హెల్త్ వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం

88త్యాళ్లూరు (క్రోసూరు): మండలంలోని 88త్యాళ్లూరులో రూ.17.50లక్షలతో నూతనంగా నిర్మించిన హెల్త్ వెల్‌నెస్ సెంటర్ భవనాన్ని ఎమ్మెల్యే నంబూరు శంకరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో పేదల కష్టాలు తెలుసుకున్న జగనన్న ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో గ్రామాల్లో హెల్త్ వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో రూ.9.80 కోట్లతో 56 హెల్త్ వెస్‌నెస్ సెంటర్లు నిర్మించామని తెలిపారు. మిగిలినవి కూడా త్వరలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. పేదల ఆరోగ్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జగనన్నకు మనం అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డాక్టర్ సిరిచందన, పీహెచ్‌సీ సిబ్బంది వీరయ్య, భూలక్ష్మి, శివపార్వతి, ఏఎన్ఎం సరస్వతి, వైఎస్సార్ సీపీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.



అమరావతి మండల పరిషత్ కార్యాలయంలో మహానేత చిత్రపటానికి నివాళులు



చాగంటివారిపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు



పెదకూరపాడులో నివాళులు అర్పిస్తున్న పార్టీ నాయకులు



లగడపాడులో అన్నదానం ప్రారంభిస్తున్న నేతలు



దేచవరంలో నివాళులర్పిస్తున్న మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, నాయకులు

సంక్షేమ పథకాల సృష్టికర్త వైఎస్సార్

- వాడవాడలా మహానేతకు ఘన నివాళి
- పలుచోట్ల చిత్రపటాలకు నేతల నివాళులు
- క్రోసూరులోని నాలుగు రోడ్ల సెంటర్‌లో విగ్రహావిష్కరణ

సత్తెనపల్లి: సంక్షేమ పథకాల సృష్టికర్త, ఆరోగ్యశ్రీ ఆవిష్కర్త అయిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి నిరంతర శ్రామికుడని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు కొనియాడారు. వైఎస్సార్ 14వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ వైఎస్సార్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన స్ఫూర్తితోనే ఆయన తనయుడు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. అనంతరం పట్టణంలోని 13వ వార్డు పార్క్ వద్ద, అమరావతి బస్సు పాయింట్‌లో వైఎస్సార్ గ్రంథాలయం వద్ద, తాలూకా సెంటర్, రైల్వేగేట్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ శాసనసభ్యుడు యర్రం వెంకటేశ్వరరెడ్డి, పక్కాల సూరిబాబు మాట్లాడుతూ వైఎస్సార్ జనరంజకమైన పాలనను, సంక్షేమ పథకాల అమలును వారు కొనియాడారు. అనంతరం ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్, రమావత్ కోటేశ్వరరావునాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబూరావు, పల్నాడు జిల్లా వైద్యుల విభాగం కన్వీనర్ డాక్టర్ గజ్జల నాగభూషణ్‌రెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, బండి మల్లికార్జున రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల బాధ్యులు పాల్గొన్నారు.

ఉచితంగా లాప్రోస్కోపి ఆపరేషన్లు అభినందనీయం

పట్టణంలోని గీతా మల్టీ స్పెషాల్టీ వైద్యశాలలో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని 20 మంది మహిళలకు ఉచితంగా లాపరోస్కోపి ఆపరేషన్లు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. శనివారం వైద్యశాలలో లాప్రోస్కోపీ స్కానింగ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద మహిళలకు ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడం స్ఫూర్తిదాయకమని తెలిపారు. డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి నిరంతరం పేదల వైద్య సేవల్ని మెరుగుపరిచేందుకు ఆలోచించారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు యర్రం వెంకటేశ్వరరెడ్డి, వైద్యశాల ఎండీ డాక్టర్ గీతా హసంతి, డాక్టర్ ఎస్. రాజమోహన్‌రెడ్డి, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కొనసాగిన కలాం చేయూత కార్యక్రమాలు

దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి పురస్కరించుకొని పట్టణానికి చెందిన ఆర్య వైశ్య నాయకుడు వెలుగూరి శరత్ నేతృత్వంలో గుంటూరు జానీ ఆధ్వర్యంలో కలాం చేయూత కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. 24వ విడత కలాం చేయూత కార్యక్రమంలో భాగంగా 6వ వార్డుకు చెందిన గౌస్యాకి మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో రూ. 12వేల విలువైన బల్ల బండిని అందించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ కలాం చేయూత పేరుతో ప్రతి ముఖ్య మైన దినోత్సవం రోజు పేదలకు ఆర్థిక భరోసా కల్పించేలా కార్యక్రమాలు నిర్వ హించడం అభినందనీయమన్నారు. వెలుగూరి శరత్ సేవల్ని ప్రశంసించారు.

వడ్డెర సంఘం ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ

వైఎస్ఆర్ వర్ధంతిని పురస్కరించుకొని వడ్డెర సంఘం ఆధ్వర్యంలో తాలూకా సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద పులిహోరను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి అంబటి రాంబాబు ప్రారంభించి, వైఎస్సార్ సేవల్ని గుర్తు చేశారు. వడ్డెర సంఘం కార్యక్రమాల్ని ప్రశంసించారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు యర్రం వెంకటేశ్వరరెడ్డి , చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ చైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్, రమావత్ కోటేశ్వరరావు నాయక్, ఏఎంసీ చైర్మన్ పెండెం బాబూరావు, పక్కాల సూరిబాబు, సహారా మౌలాలి, అచ్యుత శివప్రసాద్, డాక్టర్ నాగభూషణ్‌రెడ్డి. మక్కెన అచ్చియ్య, వేముల వరప్రసాదరావు, చెంబేటి శివరామకృష్ణ, తన్నీరు శ్రీనివాసరావు, బత్తుల సాంబశివరావు, కొమెర శివశంకర్, చల్లా శ్రీనివాసరావు, ఒంటిపులి అరుణ్, పల్లపు అంకమ్మరావు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సత్తెనపల్లి మండలంలో....

మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్ఆర్ వర్ధంతి శనివారం నిర్వహించారు. రాజశేఖరరెడ్డి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ఆర్ సేవల్ని కొనియాడారు. కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, ఎంపీపీ షేక్ యలవర్తిపాటి జైబూన్ బీ, జెడ్పీటీసీ సభ్యురాలు సంకటి నాగేశ్వరమ్మ, నాయకులు కళ్లం విజయభాస్కరరెడ్డి, కట్టా సాంబయ్య, మదమంచి రాంబాబు, డాక్టర్ మక్కెన లచ్చయ్య, చిలుకా జయపాల్, కాశీమాల ఓబయ్య, నందిగం యల్లమంద, పలు గ్రామాల సర్పంచులు, నరసింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఎం.జె.ఎం. రామలింగారెడ్డి, సచివాలయాల జేసీఎస్ కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, ముప్పాళ్ల సొసైటీ అధ్యక్షుడు అన్నపురెడ్డి సాయిరెడ్డి, యనమాల సింగయ్య, శిరిగిరి గోపాలరావు, సర్పంచ్ మెడబలిమి సతీష్, కోఆప్షన్ సభ్యుడు అజ్గర్ ఆలీ, నక్కా శ్రీనివాసరావు, షేక్ రహంతుల్లా, బ్రహ్మారెడ్డి, చొక్కెర లక్ష్మీరెడ్డి, హుస్సేన్, రామకృష్ణ, కిక్కురు కమల్ సైదా, బీరువాల జాని, ఉప సర్పంచ్ షేక్ జాని, పార్టీ టౌన్ కన్వీనర్ షేక్ సైదావలి పాల్గొన్నారు. నిరంతరం పేదల బాగోగుల కోసం పనిచేసి చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు చెప్పారు. మండలంలోని దమ్మాలపాడులో శనివారం నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతిలో ఆయన పాల్గొన్నారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు యర్రం వెంకటేశ్వరరెడ్డి, నాయకులు పక్కాల సూరిబాబు, సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కళ్లం శివరామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఎం.జె.ఎం.రామలింగారెడ్డి, సచివాలయ జేసీఎస్ కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, కళ్లం కోటిరెడ్డి ,శిరిగిరి గోపాలరావు, బద్దిగం ఎల్లారెడ్డి, బీసీ సెల్ మండల కన్వీనర్ గంజి శ్రీనివాసరావు, అన్నపురెడ్డి శివారెడ్డి పాల్గొన్నారు. మండలంలోని పలుదేవర్లపాడు, కుందురువారిపాలెం, గోళ్లపాడు గ్రామాల్లోను వర్ధంతి నిర్వహించారు.

పెదకూరపాడులో..



పట్టణంలోని 13వ వార్డు పార్క్ ఏరియాలో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే యర్రం, నాయకులు

నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరావతిలో...

మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 14 వర్ధంతి సందర్భంగా శనివారం మండల పరిధిలోని పెదమద్దూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మహానేతకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెదకూరపాడు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకుడు నంబూరు బాబూరావు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో వై.ఎస్.రాజశేఖరరెడ్డి పరిపాలనా కాలం స్వర్ణయుగమని తెలిపారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కోట హరిబాబు, క్రోసూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెంపా జ్వాలాలక్ష్మీనరసింహారావు, పెదమద్దూరు సర్పంచ్ శ్రీనాథ్, వైఎస్సార్ సీపీ నాయకులు భవిరిశెట్టి హనుమంతరావు, జె. వెంకటరావు, రామకృష్ణానాయక్, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

■ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మహానేత వైఎస్సార్ 14 వర్ధంతిని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల పరిషత్ అధ్యక్షుడు మేకల హనుమంతరావు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, ఈవోఆర్డీ ప్రసాదబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు నల్లిబోయిన బసవయ్య, శివశంకర్ పాల్గొన్నారు.

■ లేమల్లె గ్రామ బస్టాండ్ సెంటరులో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ ఉగ్గం పున్నమ్మ, యలమందయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ముప్పాళ్లలో..

మండలంలోని అన్ని గ్రామాల్లో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని వైయస్సార్ విగ్రహాలకు నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఇందూరి రామిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

■ మండలంలోని మాదలలో నేతలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోటేశ్వరమ్మ, ఉప సర్పంచ్ సైదా, ఎంపీటీసీ సభ్యుడు అంజిబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు కానాల పుల్లారెడ్డి, చిమటా శ్రీను, ఇందూరి వెంకటరెడ్డి, రాయపాటి బసవయ్య, దమ్మాలపాటి బుజ్జి, కొడవటి సుబ్బారావు, బొడ్డేటి జయరావు, గొర్రెపాటి మునయ్య, తాళ్ల నాగేశ్వరరావు, జవంగుల శ్రీను, తిరుమలశెట్టి సాంబయ్య, సుబ్బారావు, గొర్రెపాటి శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు.

అచ్చంపేటలో..

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రజలనుంచి దూరమై 14 సంవత్సరాలు గడచినా తన సంక్షేమ పథకాలతో నిరుపేదల మనస్సుల్లో శాశ్వతంగా, చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. స్థానిక వైఎస్సార్ కాంస్య విగ్రహాయానికి శనివారం ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా ఎందరో నిర్భాగ్యులకు పునర్జన్మ నిచ్చారని, ఫీజురీయింబర్స్‌మెంటు ద్వారా నిరుపేదల ఉన్నత చదువులకు బాటలు వేశారని చెప్పారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య, ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, వైస్ ఎంపీపీ గంగసాని బాబు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ సీహెచ్ఎ స్వార్కే సాయిరెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్లు చిరుమామిళ్ల నరసింహారావు, ఆకుల కోటేశ్వరరావు, లిడ్‌క్యాప్ డైరెక్టర్ ఎక్కిరాల మురళి, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ అంబటి నారాయణ, సర్పంచ్ కంబాల వీరబాబు, సొసైటీ అధ్యక్షుడు రామిశెట్టి రంగయ్య, మాజీ అధ్యక్షుడు రామిశెట్టి చిన్నయల్లమందయ్య, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి సాతర్ల శ్రీనివాసరావు, తాళ్లచెరువు సర్పంచ్ కిక్కురు అర్లారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మెహిద్దీన్, ముస్లిం నాయకులు

క్రోసూరులో వైఎస్సార్ వర్ధంతి

క్రోసూరు: సంక్షేమ పథకాల శ్రామికుడు వైఎస్సార్ అని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మండలంలోని 88త్యాళ్లూరులో గ్రామానికి చెందిన యలం ఏడుకొండలు, యలం రవికుమార్ జ్ఞాపకార్థం వారి కుమారుడు (ఎన్ఆర్ఐ) మల్లేశ్వరరావు ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన తొలి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ అని తెలిపారు. ఆయన భౌతికంగా దూరమైనా ప్రజల గుండెల్లో మాత్రం చిరస్థాయిగా నిలిపోయారని చెప్పారు. వైఎస్ ఆశయాలు, ఆలోచనల్ని పుణికి పుచ్చుకున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి అదే దారిలో పేదలకు మంచి చేస్తున్నారని పేర్కొన్నారు. నవరత్నాలతో ప్రతి పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా మారుతున్నాయని వివరించారు. ప్రజలకు మేలు చేస్తున్న జగనన్నకు ప్రజలు అండగా నిలిచి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు.

ఇద్దరికి ఆర్థిక సాయం

గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న గోదుగూల గంగమ్మ, మూగ సతీష్‌లకు వైఎస్సార్ విగ్రహ దాత యలం మల్లేశ్వరరావు రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం చేశారు. నగదును ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఇద్దరికీ అందజేశారు.



క్రోసూరులోని నాలుగు రోడ్ల సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

వైఎస్సార్ సీపీలో చేరిన నేత

ఎమ్మెల్యే సమక్షంలో గ్రామానికి చెందిన పసుపులేటి రామారావు వైఎస్సార్ సీపీలో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు అత్తోట అప్పారావు, వేజండ్ల రవి, పరాశరం, కె.వెంకట్రావు, వాసుదేవ మహారాజు, ఏఎంసీ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ సభ్యుడు జమీలా గఫూర్ పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో వై.ఎస్ సజీవం

క్రోసూరులోని నాలుగు రోడ్ల సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవైఎస్సార్ భౌతికంగా దూరమై 14 ఏళ్లు గడిచినా ప్రజల హృదయాల్లో ఇంకా బతికే ఉన్నారని తెలిపారు. అనంతరం నూతనంగా మంజూరైన 228 మందికి పింఛన్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు షేక్ జమీలా గఫూర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వెలది అప్పారావు, యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, వైస్ చైర్మన్ గార్లపాటి దాసు, సొసైటీ అధ్యక్షుడు అనుముల కోటిరెడ్డి, పాశం శ్రీనివాసరెడ్డి, డాక్టర్ షరీఫ్, సర్పంచ్ మల్లా చందమామ, గ్రామ ఉప సర్పంచ్ షేక్ మస్తాన్, వేణుగోపాలరెడ్డి, రావెళ్ల శ్రీధర్, పట్టీల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బెల్లంకొండలో..

రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి అని ఎంపీపీ చెన్నపురెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి అన్నారు. శనివారం మహానేత 14వ వర్ధంతిని మండలంలోని బెల్లంకొండ, నాగిరెడ్డిపాలెం, చంద్రాజుపాలెం, పాపాయపాలెం, వెంకటాయపాలెం, మాచాయపాలెం, నందిరాజుపాలెం, మన్నెసుల్తాన్‌పాలెం, న్యూచిట్యాల గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలసి ఎంపీపీ మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాగిరెడ్డిపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించారు. న్యూచిట్యాల, పాపాయపాలెం గ్రామాల్లో అన్నదానాల్ని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఓర్చు సాంబశివరావు, చింతారెడ్డి సాయిరెడ్డి, మర్రి ప్రసాదరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు భద్రయ్య, వైస్ ఎంపీపీలు అహ్మద్ పాషా, మరియదాసు, వివిధ గ్రామాల సర్పంచులు నరసింహానాయక్, శేషిరెడ్డి, ర మణారెడ్డి, కంభంపాటి పాప, మార్నెళ్ల సాంబశివారెడ్డి, బ్రహ్మం, ఎంపీటీసీ నరసింహానాయక్, రేగులగడ్డ శ్రీను పాల్గొన్నారు.



బెల్లంకొండలో మహానేత చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ, పార్టీ నాయకులు

బడుగుల జీవితానికి భరోసా వైఎస్సార్

రాజుపాలెం :రాష్ట్ర సుపరిపాలనకు మానవత్వాన్ని జోడించి, బడుగు జీవితాలకు భరోసా కల్పించిన జన హృదయనేత వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి చిరస్మరణీయుడని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. గణపవరంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి అధ్యక్షతన పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ మహానేత ఆశయాల సాధనకు ఆయన రూపంలో ఉన్న యువ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాల్ని ప్రవేశపెట్టి ప్రజల మన్నలను పొందుతున్నారని కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాసు లింగారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, లాయర్ యక్కాల సూరిబాబు వివరించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాసులింగారెడ్డి, మాజీ సర్పంచ్ మర్రి సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు దొంతిరెడ్డి సునీత, సర్పంచ్ పులిబండ్ల అశోక్, జీడీసీఎంసీ డైరెక్టర్ పాలవాయి ఆదినారాయణ, గణపవరం మాజీ సర్పంచ్ గన్నుపల్లి వెంకటరమణ బుల్లిబాబు, ఎంపీటీసీ మంచు నందనం, తోట లక్ష్మీనారాయణ, చీమలమర్రి బాలిరెడ్డి పాల్గొన్నారు.




గణపవరంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

■ మండలంలోని రెడ్డిగూడెం,అనుపాలెం, పెదనెమలిపురి, రాజుపాలెం ఆర్ అండ్ ఆర్ సెంటర్లలో వైఎస్సార్ విగ్రహాలకు ప్రజా ప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మండల వ్యాప్తంగా ఘనంగా నివాళులర్పించారు. పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్, ఎస్సీ కాలనీలో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, మండల కన్వీనర్ షేక్ మస్తాన్ షరీఫ్, వైస్ ఎంపీపీ బాషా, పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు నల్లపాటి యోహాను, మైనార్టీ నాయకులు భయంకర్ సుభాని, అచ్యుతరావు తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

■ మండల పరిధిలోని లగడపాడులో వైఎస్సార్ సీపీ నాయకులు బత్తుల కోటేశ్వరరావు, రాజేంద్ర ఆధ్వర్యంలో వెయ్యి మందికి అన్నాదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో వైఎస్సార్ నిలిచి ఉన్నారని తెలిపారు. అనంతరం ఎస్సీ కాలనీ, మైనార్టీ కాలనీల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 75 త్యాళ్లూరులో క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి ఆధ్వర్యంలో, గారపాడులో జెడ్పీటీసీ సభ్యురాలు స్వర్ణకుమారి ఆధ్వర్యంలో, చినమక్కెనలో గ్రామ సర్పంచ్ షేక్ బాజీ ఆధ్వర్యంలో పాటిబండ్ల, జలాలపురం, రామాపురం, బలుసుపాడు, కంభంపాడు గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమాల్లో పార్టీ ముఖ్య నేతలు బి.హనుమంతరావు, అర్తిమళ్ల నాగయ్య, యామర్తి మస్తాన్ పాల్గొన్నారు.

ప్రజల మనస్సులో వై.ఎస్‌కు చిరస్థానం



రూపెనగుంట్లలో అన్నదానం చేస్తున్న మహానేత అభిమానులు

నకరికల్లు : మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి మృతిని రాష్ట్రం యావత్తు ఇంకా జీర్ణించుకోలేకపోతోందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి అన్నారు. మండలంలోని నకరికల్లు, రూపెనగుంట్ల గ్రామాల్లో మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం అన్నదానం చేపట్టారు. దేచవరం, చల్లగుండ్ల, నర్సింగపాడు, గుండ్లపల్లి, త్రిపురాపురం, చేజర్ల, కుంకలగుంట తదితర గ్రామాల్లోనూ మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ మహానేత చేపట్టిన సంక్షేమ పథకాలు శాశ్వతంగా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నాయని తెలిపారు. అనంతరం పాపిశెట్టిపాలెంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేచార్పు అనూరాధ, జెడ్పీటీసి సభ్యుడు జూనెబోయిన హరీష్, వైస్ ఎంపీపీలు మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దూదేకుల హుస్సేన్‌బీ బాషా, మండల కో ఆప్షన్ సభ్యుడు డాక్టర్ షేక్ హుస్సేన్, మేడికొండ రామిరెడ్డి, మేడికొండ మస్తాన్‌రెడ్డి, దొండేటి కోటిరెడ్డి, కంఠనేని కోటయ్య, కావేటి రామారావు, తిరుమలశెట్టి సాంబయ్య, కోనంకి ఆదినారాయణ, గోగా యలమంద, పాశం పాపిరెడ్డి, గుత్తికొండ నన్నేసా, మద్దం సురేష్, అవుదూరి అంజిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి, శాగం చంద్రశేఖర్‌రెడ్డి, రుసుం శ్రీనివాసరావు, అలవర్తి భాస్కరరావు, కాండ్రు భిక్షమయ్య, పరసా సాంబయ్య, మైనారిటీ విభాగం ముప్పాళ్ల మస్తాన్ వలి, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.